తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం

- అలిపిరిలో భద్రతా లోపం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం రేపింది. టీటీడీ మూడంచల భద్రతను దాటుకొని ఓ భక్తుడు ఆ కెమెరాతో తిరుమలకు వచ్చాడు. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటి వచ్చి తిరుమలలోని శిలాతోరణం వద్ద భక్తులు భద్రత సిబ్బంది ఉండగానే దాన్ని ఎగరవేశాడు. ఈ విషయాన్ని గమనించిన భక్తులు విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు వెంటనే విజిలెన్స్ సిబ్బంది అతగాడిని అదుపులోకి తీసుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. డ్రోన్ కెమెరా ఎగరవేసిన వ్యక్తిని ప్రవాస భారతీయుడిగా గుర్తించారు. అందులో రికార్డ్ అయిన దృశ్యాలను అధికారులు పరిశీలిస్తున్నారు. విచారణ అనంతరం అతడిని పోలీసులకు అప్పగిస్తామని తెలిపారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 6 డిసెంబరు 2025 8 పేజీలు

ప్రతి విద్యార్థి...

లక్ష్యం వైపు అడుగెయ్యాలి

- పిల్లలపై తల్లిదండ్రులు, టీచర్ల పర్యవేక్షణ అవసరం

- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రతి విద్యార్థి వారి లక్ష్యం వైపే అడుగులు వేస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ తెలిపారు .శుక్రవారం జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని పిసిఆర్ ఉన్నత పాఠశాలలోతల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0 కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, టీచర్స్, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, పిల్లల భవిష్యత్తు, వారి ఆచరణ, రోజువారీ ప్రవర్తన, ఫోన్ వినియోగం, మత్తుపదార్థాలు, బెట్టింగ్, డ్రగ్స్ వంటి ప్రమాదకర అలవాట్లపై విస్తృతమైన అవగాహన కల్పించారు. తదుపరి ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు ఇంట్లో

2లో

వైకుంఠ ద్వార దర్శనాల్లో..

సామాన్య భక్తులకు పెద్దపీట

- 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకే కేటాయింపు

- దర్శన క్యూ లైన్ లో అన్న ప్రసాదం వృధా కాకుండా చర్యలు

- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టిటిడి ఈవో

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ డయల్ యువర్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారా దర్శనాలకు టీటీడీ చేపట్టిన ఏర్పాట్లపై ఈవో భక్తులకు వివరించారు.డయల్ యువర్ ఈవో ముఖ్యాంశాలు:నవంబర్ 17 నుండి 25వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం.వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట- డిసెంబర్ 30 నుండి జనవరి 08వ తేదీ వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు.పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164.15 గంటల సమయాన్ని సామాన్య భక్తులకే కేటాయింపు.ఈ పది రోజులకు గానూ 7.70 లక్షల మంది భక్తులకు

2లో

14 నుంచి ఇంధన పరిరక్షణపై పోటీలు

- ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతుల విద్యార్థులు పోటీలకు అర్హులు

- పేర్ల నమోదుకు వాట్సాప్ నంబర్లు

ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ -ఆవశ్యకతపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు.సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్న మయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వతేదీన ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద హోర్డింగులు ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, 14-15వ తేదీల్లో తిరుపతిలో సైన్స్ ఎగ్జిబిషన్ లో స్టాల్స్ ఏర్పాటు, 15న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, వినియోగదారులు, విద్యుత్ సంస్థ అధికారులు,సిబ్బందితో ర్యాలీ నిర్వహణ, 16న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 9, 10వతరగతుల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ - ఆవశ్యకత అంశంపై క్విజ్, వక్తృత్వపు పోటీల నిర్వహణ, 17న ఆధునిక సాంకేతికతతో స్మార్ట్ వీధిదీపాల నిర్వహణ, నీటి సరఫరా వ్యవస్థ అంశాలపై అవగాహన కల్పించేందుకు కళాశాలల విద్యార్థులకు వర్క్ షాప్స్ నిర్వహణ, 18న స్వయం సహాయక బృందాలు (ఎస్ హెచ్ జి), రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులకు, మహిళలకు వర్క్ షాప్/వెబినార్ ద్వారా స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలు, వాటి ఉపయోగాలపై అవగాహన, 19వ తేదీన గ్రామీణ వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు, ఆక్వా రైతులకు ఇంధన పరిరక్షణ, విద్యుత్, నీరు, ఇతర వనరుల సమర్థవంత వినియోగం, వ్యవసాయ పంపుసెట్ల నిర్వహణ అంశాలపై కళాజా తాలు, రైతు సంఘాలు, జన విజ్ఞాన వేదికల సహకారంతో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా తొలుత సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో డివిజనల్, సర్కిల్ స్థాయిల్లో నిర్వహించే క్విజ్, వక్తృత్వపు పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 16వతేదీన తిరుపతి నుంచి ఆన్లైన్ ద్వారా ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని, విజేత లకు ఈనెల 20వతేదీన బహుమతుల ప్రదాన కార్యక్ర మాన్ని నిర్వహించ నున్నట్లు వివరించారు.వాట్సాప్

2లో

పార్టీ సభ్యులకు..

రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర - తిరుపతి : బూర్జువా పార్టీలకు అధికారమే తప్ప ప్రజా సమస్యలు పట్టవని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. బైరాగి పట్టెడ గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ నందు సిహెచ్ శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం వీధి వ్యాపారుల సంఘం పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోపిడీ వ్యవస్థ ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ దోపిడీకి గురైన వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి పాలకులు రద్దు చేశారని మండిపడ్డారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా కలిసి వచ్చే ప్రజాస్వామ్య వాదులతో కలిసి కమ్యూనిస్టు పార్టీ వెళుతుందన్నారు. అసలు స్వాతంత్ర్య ఉద్యమంలోనే

2లో

సామాన్య భక్తులకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి) దర్శన ఏర్పాట్లు.డిసెంబర్ 30, 31, జనవరి 01 వ తేదీలకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా సర్వదర్శనం టోకెన్లు జారీ.నవంబర్ 27 నుండి డిసెంబర్ 1వ తేది వరకు దాదాపు 25 లక్షల మంది భక్తులు ఎలక్ట్రానిక్ డిప్ కోసం పేర్లు నమోదు.డిసెంబర్ 02వ తేదీ ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా 1.70 లక్షల మంది భక్తులకు సర్వదర్శనం టోకెన్లు కేటాయింపు. మొదటి మూడు రోజులు ఎస్ ఈ డి., శ్రీవాణి దర్శనాలు రద్దు. మిగిలిన 7 రోజులకు గాను ఈరోజు (5వ తేదీ)ఉదయం 10 గం.లకు శ్రీవాణి దర్శనం టికెట్లు, మధ్యాహ్నం 3 గం.లకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేస్తాం. (రోజుకు శ్రీవాణి దర్శనం - 1,000, ఎస్ఇడి - 15,000).జనవరి 02 నుండి 08వ తేదీ వరకు వి క్యు సి - 2 ద్వారా భక్తులకు సర్వదర్శనం.ఈ 10 రోజులలో తిరుపతిలో సర్వదర్శనం టోకెన్లు జారీ చేయబడవు.ఈ 10 రోజులలో ప్రత్యేక దర్శనాలు రద్దు.స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే దర్శనం.దాతలకు సంబంధించిన టికెట్లను ఈ రోజు ఉదయం 10 గం.లకు ఆన్ లైన్ లో బుకింగ్ కు అవకాశం.జనవరి 6, 7, 8 తేదీలలో స్థానికుల దర్శనానికి డిసెంబర్ 10వ తేదీన ఆన్ లైన్ లో బుకింగ్ కు అవకాశం.ఈ కార్యక్రమంలో టీటీడీ టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీ కృష్ణ, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యం వైపు అడుగెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి) ఏమి చేస్తున్నారు? ఫోన్లో ఏమి చూస్తున్నారు? వారి రోజువారీ ప్రవర్తనలో ఏమి మార్పులు కనిపిస్తున్నాయి వంటి విషయాలను జాగ్రత్తగా గమనించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేకంగా ఈ రోజుల్లో చిన్న వయస్సులో ఫోన్ వినియోగం పెరిగిపోవడంతో, పిల్లలు పలు రకాల యాప్స్ మాత్రమే కాకుండా ఇంకా ఏ ఇతర తెలియని యాప్స్ ఉపయోగిస్తున్నారో తల్లిదండ్రులు తెలుసుకోవాలని చెప్పారు. చిన్న పిల్లలకు ఆలోచన, అవగాహన తక్కువగా ఉంటుందని వారు ఏది చూస్తే అదే నమ్ముతారు. అందుకే తల్లిదండ్రుల బాధ్యత మరింత పెరుగుతుందన్నారు.అలాగే, ఎంత బిజీ జీవితంలో ఉన్నా, ప్రతి రోజు కనీసం కొంత సమయం పిల్లల కోసం కేటాయించి, వారితో మాట్లాడటం, వారి మనసు ఎలా ఉందో తెలుసుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మన పిల్లలు ఎలా ఉన్నారు అనేది ఉపాధ్యాయుల ద్వారా కూడా తెలుసుకోవాలి. స్కూల్లో టీచర్లు ఏమి చెబుతున్నారు, చదువులో ఏ రంగంలో బాగా చేస్తున్నారు, ఏ రంగంలో వెనుకబడుతున్నారు, ఏవైనా చెడు అలవాట్లు ఉన్నాయా అన్న విషయాన్ని ప్రతి తల్లిదండ్రి క్రమం తప్పకుండా తెలుసుకోవాలనిసూచించారు. తల్లిదండ్రులు, గురువుల నిర్లక్ష్యం వల్ల కొంతమంది పిల్లలు పొగాకు , గుట్కా, పాన్ మసాలా వంటి పదార్థాలకు అలవాటు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, ఒక్క స్కూల్ మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, టీచర్లు, పోలీసులు ముగ్గురూ కలిసి పనిచేసినప్పుడే పిల్లల్లో చెడు అలవాట్లను అరికట్టగలుగుతామని స్పష్టం చేశారు.ప్రతి విద్యార్థి తన లక్ష్యం వైపు అడుగేసి ముందుకు సాగాలి. చెడు అలవాట్లు, చెడు స్నేహితులు, సోషల్ మీడియాలోని చెడు ప్రభావం ఇవన్నీ జీవితాన్ని పాడుచేస్తాయి. మంచి లక్ష్యాలు పెట్టుకొని వాటి కోసం క్రమశిక్షణతో కృషి చేయాలని తెలిపారు.సమావేశం అనంతరం, జిల్లా స్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీలలో గర్ల్స్ టీం గెలుచుకున్న గోల్డ్ మెడల్స్ ట్రోఫీని విజేతలకు ఎస్పీ స్వయంగా ప్రదానం చేస్తూ అభినందనలు తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నిబద్ధత పెంచుతుందని, స్కూల్లు క్రీడలపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు టౌన్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్, పి.సి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్‌పూర్ణాని,తల్లితండ్రులు,టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు

(మొదటి పేజీ తరువాయి) పాల్గొనని వారు స్వాతంత్ర్యం సాధించామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. భారతదేశం సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, ఎస్ వి యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె.వి.రమణ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. ఉద్యోగ కార్మిక కష్టజీవుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు అవసరమన్నారు. కార్మికుల పని గంటలు తగ్గింపు కోసం అనేక పోరాటాలు చేయడానికి కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ఉపయోగపడిందన్నారు.ప్రతి పార్టీ సభ్యులు సైద్ధాంతికం గా , రాజకీయంగా ఎదగాలని అందుకు అవసరమైన చైతన్యం కలిగి ఉండాలని అలాంటి చైతన్యం కావాలంటే మార్క్సిజంను అధ్యయనం చేయాలని సూచించారు.ఈ శిక్షణా తరగతుల్లో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థినీలు నైతిక విలువలతో నడుచుకోవాలి: ఎంఈఓ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ప్రభుత్వ బాలికల బసవరాజ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ గల్లా గంగాధర్ నాయుడు మెగా పేరెంట్స్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంఈఓ నటరాజ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు నైతిక విలువలతో నడుచుకోవాలన్నారు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరాలని దానికి తల్లిదండ్రుల సహకారం ఉండాలని తెలియజేశారు విద్యార్థులు తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని ఆ బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరుతున్నామన్నారు ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నా మన్నారు కళాశాలకు వచ్చి విద్యార్థినిలకు టెక్స్ట్ బుక్ నోట్ బుక్స్ ప్రాక్టికల్ సంబంధించిన రికార్డ్స్ మ్యానువల్ మరియు ఐఐటీ నీట్ సంబంధించిన కాంపిటీటివ్ బుక్స్ నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం తల్లికి వందనం సమయంలో విద్యా శక్తి పథకం ద్వారా విద్య బోధన లాంటి ఎన్నో సదుపాయాలను ప్రభుత్వం విద్యార్థినీలు అందిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణపై పోటీలు

(మొదటి పేజీ తరువాయి) ద్వారా పేర్ల నమోదు:ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి చదువుతున్న విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ లో ఇంధన పరిరక్షణ-ఆవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా తమ పేరు, చిరునామా, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబరు: 87124 80430 ద్వారా డిసెంబరు 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగానూ, అదే అంశంపై సృజనాత్మక ఆలోచనలతో తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో 2 నిమిషాల నిడివిగల షార్ట్ వీడియోస్ ను వాట్సాప్ నంబరు: 87124 80431 ద్వారా డిసెంబరు 16వతేదీ సాయంత్రం 5 గంటల్లోగా పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

గుత్తా విజయకుమార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి : మనస్తత్వశాస్త్రంలో "సహిత విద్య ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రవర్తనా నైపుణ్యాలను బోధించడం లో - ఉపాధ్యాయుల యొక్క ప్రాముఖ్యత మరియు ప్రభావం" అనే అంశం పైన ప్రొఫెసర్ దువ్వూరు జమున, (పూర్వ ఉపకులపతి, శ్రీ పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం, తిరుపతి) మార్గదర్శకత్వం లో పరిశోధన చేసిన గుత్తా విజయకుమార్ కి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రధానం చేసింది. విజయ్ కుమార్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణ మండలి, అమరావతి నందు పనిచేస్తున్నారు. ఇంతకు ముందు సర్వ శిక్ష అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ మరియు అమరావతి నందు పని చేసి సహిత విద్య రంగంలో విశేషమైన సేవలందించారు. జాతీయస్థాయిలో వివిధ కార్యక్రమాలలో రిసోర్స్ పర్సన్ గా పని చేసినారు. 2002-03 లో భారత ప్రభుత్వం ఎంపిక చేసి, ఐర్లాండ్ నందు ప్రత్యేక విద్య లో హయ్యర్ డిప్లొమో పొంది నాటి నుండి నేటి వరకు మన రాష్ట్రం లోని దివ్యాంగ పిల్లల చదువుకోసం కృషి చేస్తున్నారు. సైకాలజీ విభాగం నందు సహిత విద్య లో డాక్టర్ రేటు పొందుట గర్వించదగిన విషయం మరియు ఆయన ఎంచుకొని, పనిచేస్తున్న సబ్జెక్టు నందు డాక్టరేట్ ద్వారా ఆ రంగంలో మరింత కృషి చేస్తారని, ఈ సందర్భంగా అనేకమంది విద్యావేత్తలు ఆయనకు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు.

వీధి కుక్కల స్వైర విహారం

విశాలాంధ్ర - కల్లూరు: మండలంలోని కల్లూరులో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులను వెంబడించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కలు స్వైర విహారంతో ప్రజలు బెంబేతెత్తుతున్నారు. రాత్రి సమయాలలో సైతం రోడ్లపైకి వచ్చి నడుచుకుంటూ వేళ్లే వారిపై వీధి కుక్కలు దాడులకు పాల్పడుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కావున అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు.

రోడ్డుకి ఇరువైపులా వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర - కల్లూరు: మండలంలోని కల్లూరు పంచాయతీ పరిధిలోని సదుం మార్గంలో రోడ్డుకు ఇరువైపులు ఉన్న ముళ్ల కంపలు వ్యర్థాలను తొలగించారు. స్థానిక టిడిపి నాయ కులు అన్సర్ భాష సమస్యను గుర్తించి జెసిబితో రోడ్డు కు ఇరువైపులా శుభ్రం చేయించారు. దీంతో ఈ మార్గంలో ఉన్న పాఠశాల విద్యార్థులకు, వాహనాలకు ఆటంకం తొలిగిపో యింది.టిడిపి నాయకులు అన్సర్ భాషను స్థానికులు అభినందించారు.

రుచికరమైన భోజనం ఏర్పాటు ప్రభుత్వ ధ్యేయం

- ఏఎంసి చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ:- బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వం ధ్యేయం అంటూ ఏఎంసీ చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు అన్నారు. మండలంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్న భోజనం విద్యార్థులతోపాటు భోజనం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు సమన్వయపరచడానికి ఎంతో దోహదపడుతుం దన్నారు.మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సత్యవేడు నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ శంకర్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ కార్యక్రమాలను మండలంలో నిర్వహిస్తున్నామన్నారు.విద్యార్థులకు మంచి చదువుతో పాటు రుచికరమైన భోజనం అందిస్తున్నది.ఉన్నతమైన విలువలతో కూడిన విద్యా విధానాన్ని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అందాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగినదన్నారు. ఈ సమావేశం ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు తల్లిదండ్రులకు తెలుస్తుం దన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులతల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

విశాలాంధ్ర-రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అందులో భాగంగానే శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగానే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సంబంధం బలోపేతం చేయడం అన్నారు. విద్యార్థుల విద్య మరియు వ్యక్తిగత పురోగతిని చర్చించడం, తల్లిదండ్రుల అభిప్రాయాన్ని సేకరించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించగలుగుతామని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి. నెం.459/ఇ1/2024 తేది: 04-12-2025

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

పుత్తూరు పురపాలక సంఘము నందు BPS, 2019, & LRS, 2020 Grants నుండి ఒక్కు పనికి, General Funds నుండి 15 పనులకు గాను మొత్తం 16 పనులకు (టెండరు నోటి నెం.35/2025-26 & 63/2025-26 (2nd Call) 79/2025-26 to 92/2025-26) అర్హతలు కలిగినవారి నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవలెను. http://tender.apeprocurement.gov.in

కమీషనరు,
పుత్తూరు పురపాలక సంఘం.

డైట్ యూపీ పాఠశాలను సందర్శించిన డీఈవో వరలక్ష్మి

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటి నగరం ప్రభుత్వ డైట్ యూపీ పాఠశాలను శుక్రవారం ఉదయం జిల్లా విద్యాశాఖ అధికారిని బి వరలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా పిటిఎం సమావేశంలో డీఈవో వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. పేరెంట్స్ సమావేశం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగమని అన్నారు. డీఈవో అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చక్కగా సమాధానాలు చెప్పడంతో సంత ృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు విజయకుమార్, మనోజ్ కుమార్, యూపీ పాఠశాల హెచ్ఎం దామోదరం, పాఠశాల కమిటీ చైర్మన్ ప్రసాద్, డైట్ అధ్యాపకులు దాము విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

- జడ్పిటిసి సభ్యులు వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివ ృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఆవశకమని జడ్పిటిసి సభ్యులు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై ఉపాధ్యాయులతో తమ పిల్లల లోటుపాట్లను చర్చించడం అవసరం అన్నారు. విద్యార్థుల సమగ్రాభివ ృద్ధికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సహకారంతో పాఠశాలకు మొట్టమొదటి సారి సోలార్ పవర్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యాభివ ృద్ధికి దాతలు సహకారం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చే దాతలకు సాదర స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్క ృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో దాతలు కవిన్, పూర్వ విద్యార్థి మల్లికార్జున్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్కబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు

- జడ్పిటిసి కాపీరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: స్కబ్ టైఫస్ వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి జడ్పీటీసీ సభ్యులు కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ కోతలు, రబీ పంటనాట్ల వేళ్ల ఏపీ వ్యాప్తంగా 800 కేసులు నమోదు కావడం కలవరపెడుతోందన్నారు. చిగ్గర్ అనే పురుగు వలనే ఈ వ్యాధి వస్తుందన్నారు. ఈపురుగు కాటు వలన శరీరంపై నల్లని చిన్నచిన్న మచ్చలు, తీవ్రజ్వరం, ఒంటి నొప్పులు, వాంతులు, విరేచనాలతో ఆస్పత్రి పాలవుతున్నారన్నారు. పొలాలు, అడవులు, తడినేల, పవువుల మేత ప్రాంతాల్లో పనిచేసేవారికి ఈ పురుగుకాటుఎక్కువగా ఉందని తెలిపారు. రైతులు పొలాల్లో పనిచేసే సమయంలో చేతికి, కాళ్లకు తొడుగులు వేసుకోవాలన్నారు. అదే విధంగా చిన్నారులకు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇది ప్రాణాంతక వ్యాధి కాదని దీనిపై ఆందోళన చెందాల్సినఅవసరం లేదన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్నవారు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటే నయమవుతుందని తెలిపారు. ఈ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం కూడా ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తుంది అన్నారు.

మొగిలి ఘాట్‌లో వడగండ్ల వాన



విశాలాంధ్ర - బంగారుపాలెం : చిత్తూరు జిల్లాలోని మొగిలి ఘాట్ల ప్రాంతంలో గురువారం సాయంత్రం అరుదైన వాతావరణం కనిపించింది. సాధారణ వర్షానికి తోడుగా, మంచు లాగా వడగండ్ల వాన పడటం స్థానికులను, అటుగా ప్రయాణించే వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. అల్పపీడనం ప్రభావంతో పెరిగిన చలి తీవ్రత మరియు వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగానే ఈ అసాధారణ దృశ్యం ఏర్పడినట్లు వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. ఈ అరుదైన ఘటనను పర్యాటకులు తమ కెమెరాలలో బంధించారు.

ఎమ్మెల్యే బొజ్జల కృషితోనే
మొదటిస్థానంలో శ్రీకాళహస్తీశ్వరాలయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భక్తులకు మెరుగైన సేవల్లో శ్రీకాళహస్తీశ్వరాలయం రాష్ట్రంలో మొదటిస్థానం సాధించిందంటే అది ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, సూచనలు,సలహాలతోనే అని టీడీపీ యువనాయకుడు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్ర సాద్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాష్ట్రంలో టాప్‌ర్యాంకు సాధించడంతో సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అభినందిం చార న్నారు. తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల పనితీరు ను ప్రభుత్వం సర్వే నిర్వహించిందన్నారు. ఇందులో 72.7శాతం భక్తుల సంతృప్తి రేటింగ్‌లో శ్రీకాళహస్తీశవరాలయం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిందని తెలిపారు. ఇందుకు అవినీతి రహిత పరిపాలన, ఆలయ అభివ ృద్ధిపై అంచలంచల పట్టుదల, సేవకు అంకిత భావంతో ఎమ్మెల్యే క ృషి చేశారన్నారు. శ్రీకాళహస్తీ శ్వరాల యంలో దళారీ వ్యవస్థను ఎమ్మెల్యే రూపుమాపారన్నారు. ప్రముఖుల నుంచి సామాన్యుడి వరకు దళారీ వ్యవస్థ, ఎలాంటి వ్యక్తి సాయం లేకుండా రూ.500 టిక్కెట్‌తో స్వామివారి అంతరాలయ దర్శనం ఏర్పాటు చేయించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. గత వైసీపీ పాలనలో నెలకు రూ.కోటి దాటని హుండీ ఆదాయం కోటి దాటలేదన్నారు. భక్తుల సంఖ్య కూడా బాగా తగ్గిందన్నారు. పరిపాలనలో అవినీతి ఆరోపణలు పెరిగాయన్నారు. సేవల నాణ్యత బాగా తగ్గిందన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శ్రీకాళహస్తీశ్వరాలయంపై ప్రత్యేక ద ృష్టి పెట్టారన్నారు. నిత్యం ఆలయాభివృద్ధిపై క ృషి చేస్తున్నట్లు తెలిపారు. దీంతో హుండీ ఆదాయం నెలకు సుమారు రూ.3కోట్ల మార్కును దాటిందని చెప్పారు. భక్తుల సంఖ్యకూడా రానురాను పెరిగింద న్నారు. నిధుల వినియోగంగ కూడా పారదర్శకంగా జరిగిందన్నారు. అవినీతికితావు లేకుండా స్వామివారికి సేవ చేస్తుండటమే ఈ అరుదైన గౌరవానికి ములకారణమన్నారు. ఇక దళారీ వ్యవస్థపై ప్రత్యేక ద ృష్టి పెట్టారన్నారు. టిక్కెట్ దందాలకు మంగళం పలికారన్నారు. దీంతో దర్శనం వ్యవస్థలో దోపడి వ్యవస్థ పూర్తిగా ఆగిందన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా స్వామి అమ్మవార్ల దర్శనాలు అవుతున్నాయని తెలిపారు. భక్తుల సౌకర్యం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టార న్నారు. ఆలయ పరిధిలో రేకుల షెడ్డుల నిర్మానాలు, ఆన్‌లైన్ ద్వారా పూజా టిక్కెట్ల విక్రయాలు, వైద్యసదుపాయాలు, నిరంతరాయంగా ప్రసాదాలు పంపిణీ, శానిటేషన్‌పై పూర్తిగా అప్‌గ్రేడ్ అయిందన్నారు. ఇలాంటి చర్యలతోనే భక్తులు సంతృప్తి చెందిన రాష్ట్రంలోనే శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అత్యున్నతస్థాయికి చేర్చారన్నారు. ఈ ర్యాంకు పదిలంగా ఉండేలా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ముక్కంటి ఆలయంపై మరింత శ్రద్ధపెట్టారని నాగమల్లి దుర్గాప్రసాద్ తెలిపారు.

ఎస్‌టియు తిరుపతి నగర శాఖ ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్‌టియు మండల కౌన్సిల్ సమావేశంలో ఎస్‌టియు తిరుపతి నగర శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .గౌరవాధ్య క్షుడు :హరిప్రసాద్ రెడ్డి అధ్యక్షులు :బి .రమేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి:పి .మనోహర్ ఆర్థిక కార్యదర్శి: ఏ.వాసు మహిళా కన్వీనర్ :జయసుధఅసోసియేట్ అధ్యక్షులుగా వినోద్ ,నవీన్ ,యువరాజ్ .ఉపాధ్యక్షులు :జయంతి, జ్యోతి ,శారదవేణి, హేమలత ,పుష్పలత ,గాయత్రి ,సుభాషిణి ,హేమ మాధురి .అదనపు కార్యదర్శులుగా: అనిల్ కుమార్, సూర్యప్రకాష్ ,షణ్ముఖ రావ్ ,కిరణ్ ,గణేశ్ ,మౌళి క ృష్ణ మహేష్ ,లక్ష్మణకిషోర్ ,వెంకటేష్ ,శ్రీరాములు ,శేషాద్రి .సి పి ఎస్ కన్వీనర్గా:నవీన్‌మైనారిటీ కన్వీనర్ గా:మేరీ ఉపాధ్యాయవాణి కన్వీనర్గా:అగస్టీన్ రాజ్ జిల్లా కౌన్సిలర్లుగా: ధనంజయులు నాయుడు, రేణుకాదేవి,మురళీ కృష్ణ,మునికృష్ణ నాయుడు ,ప్రవీణ్ ,వెంకటేష్ ,ద్రాక్షాయణి ,బిక్కా మురళి, మల్లికార్జున లను ఎన్ను కోవడం జరిగింది .ఎన్నికల అధికారి గా వాసు పరిశీలకులుగాబీ గాజుల నాగేశ్వరరావు ,జగన్నాథం లు వ్యవహరించారు.

పొంగిపొర్లుతున్న చెరువులు

విశాలాంధ్ర - కల్లూరు: బంగాళాఖాతంలో లేచిన వాయుగుండం తీవ్ర తుఫానుగా గత కొద్దిరోజులుగా వర్షాలు కురిసిన నేపథ్యంలో వాగులు,వంకలు, చెరువు మొరవలు పొంగిపొర్లుతున్నాయి. దేవలం పేట పంచాయతీ పెద్ద చెరువు మొరువ పొంగుతూ వాహనదారులకి ఆహ్లాదకరంగా అనిపిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు .

ఘనంగా బంగారుపాలెం వైఎస్‌ఆర్సిపి నాయకుడి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - బంగారుపాలెం: బంగారుపాలెం వైఎస్‌ఆర్సిపి నాయకుడు పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు జరిగిన ఈ వేడుకల్లో నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చిత్రంలో కనిపిస్తున్న విధంగా, నాయకుడు మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఒక చోట గుమిగూడి ఈ వేడుకను ప్రారంభించారు. పార్టీ నాయకుడికి కార్యకర్తలు పూలదండలు వేసి, కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా, వైఎస్ ఆర్సిపి నాయకుడు మాట్లాడుతూ, “పార్టీ కోసం, ప్రజల కోసం మరింత ఉత్సాహంతో పనిచేయడానికి ఈ ఆశీర్వాదాలు నాకు శక్తిని ఇస్తాయి. కార్యకర్తల ఒదరికీ నా క ృతజ్ఞతలు” అని తెలిపారు. పార్టీ నాయకుడు నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

క్రమశిక్షణతో ఉన్నత స్థానాలు చేరుకోవచ్చు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: క్రమశిక్షణతో ఉన్నత స్థానాలు చేరుకోవ చ్చని టీడీపీ నాయకుడు, టౌన్‌బ్యాంకు మాజీ డైరెక్టర్, పాఠశాల కోఆప్షన్ మెంబర్, పూర్వవిద్యార్థి డిల్లీబాబు అన్నారు. పట్టణంలోని బహదూరుపేటలో గల పురపాలక సంఘ ప్రాథమికోన్నత పాఠశాలలో మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల అభివ ృద్ధిపై చర్చించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుపాల్గొన్నారు.

విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత శిఖరాలు అందుకోవాలి

మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష!

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని వేలుపట్ల మున్సిపల్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం యాదవ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికలో నడుచుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరారు ఉపాధ్యాయులు బోధించే విద్యను సక్రమంగా ఉపయోగిం చుకొని ఉత్తీర్ణత సాధించాలని కోరారు విద్యార్థులు మంచి నడవడికలో ముందుకు సాగాలంటే తల్లిదండ్రుల సహకారం కచ్చితంగా ఉండాలని తల్లిదండ్రుల సహకారం ఉన్నప్పుడే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు కలుసుకొని విద్యార్థి యొక్క మంచి చెడులను తెలుసుకున్నప్పుడే విద్యార్థి మంచి నడవడికలో నడిచి ముందుకు సాగడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేశాధి ప్రకాష్ స్థానిక వ్యక్తి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: టీడీపీలో కష్టపడే కార్యకర్తలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సముచితస్థానం కల్పిస్తున్నారని టీడీపీ నాయకులు వెంకటాచలం, కన్నలి ప్రవీణ్ కుమార్‌రెడ్డిడ్డి, ప్రసాదానాయుడు అన్నారు. పట్టణంలోని పీఆర్ అతిదగృహాం వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన చలపతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కనపర్తి గ్రామానికి చెందిన దళిత సామాన్య కార్యకర్త చలపతికి ఈపదవి దక్కడం సంతోషకరమన్నారు. ఈయన సేవను గుర్తించి ఎమ్మెల్యే సముచిత స్థానం ఇచ్చారన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

- ముఖ్య అతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,ఐరాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో భవిత కేంద్రం నందు శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఎంఈఓ రుశేంద్రబాబు సమగ్ర శిక్ష అభియాన్ భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కవిత, సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల తల్లిదండ్రులు అలసత్వం చూపకుండా, భవిత కేంద్రంలో చేర్చాలని దివ్యాంగులు ఎంతోమంది ఉన్నత చదువులు చదివి ఉన్నతాధికారులుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎంఈఓ రుశేంద్రబాబు మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని, డబ్బు కోసమో, ఆస్తి కోసం మేనరికపు వివాహాలు చేసుకోవడం వల్ల దివ్యాంగులుగా పిల్లలు పుడుతున్నారని, దీనిపై అనేక స్వఛ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని, అంగవైకల్యం ఉందని పిల్లలను ఇంటిలోనే ఉంచుకోకుండా భవిత కేంద్రాలలో చేర్చాలని , రాష్ట్ర ప్రభుత్వం పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని, వారికి మంచి పోషక ఆహారాలు అందించి, తెలివివంతులుగా తీర్చిదిద్దే విధంగా భవిత కేంద్రాల పని చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగుల తల్లిదండ్రులకు, పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు హరినాథ్, దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి విశేష స్పందన

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో శు క్రవారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు సమావేశానికి ముఖ్య ఉద్దేశం తల్లిదండ్రులు తమ పిల్లల పురోగతి పై ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకుని తమ అమ్మాయి, అబ్బాయి లు ఏ సబ్జెక్టు పై మక్కువ చూపిస్తున్నారు ఏ ఏ సబ్జెక్టులలో పురోగతి చెందుతున్నారు నడవడిక ఏ విధంగా ఉంది తదితరాలను చర్చించుకొనుటకు ముఖ్యంగా విధ్యార్ధి, విధ్యార్ధిని భవిష్యత్తులో దేనిలో రాణించేందుకు అస్కారాల గురించి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చర్చించుకుని అందుకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసి భవిష్యత్తులో మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నిక ృష్ణ నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ సీతాపతి మైనారిటీ నాయకులు పాఠశాల ప్యారెంట్స్ కమిటీ ఛైర్మన్ హసేన్ సాబ్, ఆదిల్ బాషా, చాంద్ బాషా, నిసార్, నియాజ్ అహ్మద్, విధ్యార్థుల తల్లిదండ్రులు, మండల విద్యాశాఖా ధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర - కల్లూరు: చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పులిచెర్ల సింగల్ విండో అధ్యక్షుడు లెక్కల ధనంజయ నాయుడు తెలిపారు. శుక్రవారం పులిచెర్లలో ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ 3.0కార్యక్రమం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నారని అయితే డీఎస్సీ ఉద్యోగాల నియామకాలు రాష్ట్రంలో జరిగినట్లు దేశంలో ఎక్కడ జరగలేదని తెలిపారు. అందుకే మంచి నాయకుడిని ఎన్నుకుంటే మంచే జరుగుతుందని రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారని రాబోవు కాలంలో చంద్రబాబునాయకత్వాన్ని ఎంచుకోవాలని తెలిపారు.

విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర -పాకాల : పాకాల మండలంలోని దామలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థికి చంద్రగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాటూరు మోహన్ ప్రోత్సాహక బహుమతి అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో మొదటి స్థానం పొందిన విద్యార్థి మోనిష్ కు శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా చంద్రగిరి సభ్యులు పులివర్తి నాని చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటూరు మోహన్ తో పాటు ఆయన సతీమణి సంధ్యారాణి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలో వెంటనే స్పందించే లైన్మెన్ వేణు

విశాలాంధ్ర - కల్లూరు: మండలంలోని దేవాలయం పేట, పాలెం పంచాయతీలలో ఎలాంటి విద్యుత్ సమస్య వచ్చినా వ్యవసాయ రైతులకు,ప్రజలకి ఎల్లప్పుడూ అందుబా టులో లైన్మెన్ వేణు ఉంటాడని, ప్రతి ఒక్క సమస్యకి స్పందిస్తాడని ప్రజలు రైతులు తెలిపారు.

గుడిపాల భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : మండలంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ప్లస్ నరహరిపేట స్కూల్ పరిధిలోని భవితా కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి 2 గణపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు దూర్వా సులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్ర మాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా భవితా కేంద్రంలో అందిస్తున్న ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య సేవలను ఇద్దరూ వివరించారు. గుడిపాల పరిధిలో చదువుకున్న అనేక మంది దివ్యాంగ విద్యార్థులు ప్రస్తుతం డిగ్రీలు, బీటెక్ వంటి ఉన్నత చదువులు కొనసాగిస్తుండటం గర్వకారణమని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా డిఆర్ఓ మోహన్ కుమార్, జి జె ఎమ్ చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ చెన్నకేశవులు నాయుడు, ఎస్.ఎం.సి చైర్‌పర్సన్ దిల్లీభాయ్ హాజరై పిల్లలను ఉత్సాహపరిచారు. తరువాత నిర్వహించిన ఆటపోటీల్లో విజయం సాధించిన దివ్యాంగ పిల్లలకు బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఈఈ.డి.ఎస్ విజయ్‌కుమార్, ఐఆర్పి ఉపాధ్యాయులు వాణి, బబిత, ఎంఆర్సీ సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమం అనం తరం విచ్చేసిన వారందరికీ రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు.

కొత్త బోర్‌తో తప్పిన నీటి కష్టాలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం గ్రామ సచివాలయం దగ్గర ఎంపీపీ నిధులతో వేసిన బోరు కు నూతన మోటార్ బిగించి పైపులువదలడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై బోర్ మోటర్ ను ప్రారంభించిన బైరెడ్డిపల్లి మండల ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప. గత పది రోజుల నుండి బైరెడ్డిపల్లి మండలంలో ఇంచుమించు అర్ధ గ్రామానికి పంచాయితీ కుళాయిలలో నీళ్లు రాలేదు. చెరువులు నిండడం వలన నీటి బోర్లు చెరువుల మధ్యలో ఉండటం చేత ఈ ఇబ్బంది కలిగింది ఈ ఇబ్బంది నుండి విముక్తి కలిగించడానికి మండల ఎంపీపీ సహకారంతో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి 3 లక్షల రూపాయల గ్రాంటును మంజూరు చేయడం జరిగినది పంచాయతీ కార్యదర్శి మహేష్ ,సర్పంచ్ వెంకటేష్ చొరవ తీసుకొని వేగంగా పనులు కానించడంతో కొత్త బోర్లు ఓటర్ నమోదు నీటిని సప్లై చేయడానికి సిద్ధపరచడం జరిగినది, ఈ కార్యక్రమంలోవైసీపీ మండల కో కన్వీనర్ కార్తీక్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులో నైపుణ్యాల పెంపు ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగు

విశాలాంధ్ర - కల్లూరు: విద్యార్థుల నైపుణ్యం ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగుపడుతుం దని,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై ఉపాధ్యా యులు,తల్లి దండ్రులు సమిష్టి బాధ్యత వహిం చాలని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు అష్రూఫ్ సూచించారు. ఈ సమావేశంలో వాసవి క్లబ్ సభ్యులు ఆర్ ఎన్ రాజన్, ఆర్ ఎన్ బాలాజీ, ఉపా ధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నూర్ మహమ్మద్, మునిరత్నం, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వేనాటి ముని రెడ్డి 25వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర- సుళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం తెలుగు దేశం పార్టీ నాయకులు, ఎస్డీసీసీ చైర్మన్ కీర్తిశేషులు వేనాటి మునిరెడ్డి 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ పాలకమండలి సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి, తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ ఆధ్వర్యంలో వేనాటి ముని రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వి.ఎం.ఆర్ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాలొని జోహార్ వి.ఎం.ఆర్ అంటూ నినా దాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వి ఎం ఆర్ పార్టీకి ఎంతో సేవ చేశారని, ఆయన చెప్పిన వాళ్లే శాసనసభ్యులుగా గెలుపొంది వాళ్లనుమంత్రులను చేసిన ఘనత మా పెద్దాయన వేనాటి ముని రెడ్డిది అని చిట్టేటి పెరుమాలు అన్నారు. అనంతరం వేనాటి రామచంద్రారెడ్డి, చిట్టేటి పెరిమాలు చేతుల మీదుగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బట్ట సుబ్రహ్మణ్యం యాదవ్, యామన బోయిన చెంగయ్య, నులేటి రమణయ్య, చిట్టేది విజయ్ కుమార్, నాప మునిరాజా, నాదం మంజుల, బుద్ధి విజయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేరెంట్స్ మీటింగ్ విద్యార్థులకు ఓ వరం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విద్యార్థులకు ఓ వరమని ఎంపీడీవో టి.చంద్రమౌళి అన్నా రు. శుక్రవారం కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు ఏర్పడడం వల్ల విద్యార్థులు పుణ్యాన్ని జ్ఞానాన్ని పెంపొందించడం జరుగుతుంద న్నారు. మధ్యా హ్న భోజన గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్నా యుగంధర్, పాఠశాల హెచ్ఎం మర్రిశేఖర్, సర్పంచ్ ధనుంజయ వర్మ, కార్యదర్శి సెల్వి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సుబ్రహ్మణ్యం స్వామి ఆలయ అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉమా శంకర్, పాఠశాల కమిటీ చైర్మన్ షేక్ సంధాని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిపాల ఎంపీపీకి అవిశ్వాసం

- పదవి కోల్పోయిన ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) ప్రసాద్ రెడ్డికి తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. మండలంలోని 12 మంది ఎంపీటీసీలలో 8 మంది ఆయ నపై అవిశ్వాస తీర్మానం తెరపైకి తీసుకొచ్చి, సమావేశంలో వ్యతిరే కంగా ఓటు వేశారు. శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.పి సాయినాథ్, ఎంపీడీవో శిరీష చిత్తూ రు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ హాజరై ప్రక్రియను పర్యవేక్షిం చారు. సభ్యుల మధ్య జరిగిన ఓటింగ్‌లో ప్రసాద్ రెడ్డి పదవిలో కొనసాగేందుకు కావాల్సిన మద్దతు లభించకపోవడంతో అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందింది. అవిశ్వాస తీర్మానం ఆమోదం పొందడంతో వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపీపీగా ఉన్న ప్రసాద్ రెడ్డి పదవి అధికారికంగా రద్దయినట్లైంది. ఈ పరిణామంతో గుడిపాల మండల రాజకీయాల్లో నెలకొన్న అసంత ృప్తి బహిర్గతమైంది.

వైఎస్ఆర్సిపి యువ నాయకుడు శైలేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలో వైయస్సార్సీపి నాయకుడు మొగసాల శైలజ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి మొగసాల క ృష్ణమూర్తి ఇంటి ఆవరణలో కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని వైఎస్ఆర్సిపి యువ నాయకులు పాల్గొన్నారు.

భార్య, ప్రియుడిపై భర్త కత్తితో దాడి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు: పరాయి వ్యక్తితో తన భార్య పడకగదిలో ఉండడాన్ని జీర్ణించుకోలేక పోయిన భర్త కత్తితో ఇద్దరిని నరికిన సంఘటన గేటుపుత్తూరులోని పిల్లారిపట్టు రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకొంది. సీఐ శేఖర్రెడ్డి కథనం మేరకు గేటుపుత్తూరులోని పిల్లారిపట్టు వీధికి చెందిన హరి(45) లక్ష్మీ(35) భార్య భర్తలు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. హరి హేర్ కట్టింగ్ చేసుకొంటూ భార్య పిల్లలను పోషిస్తున్నాడు. లక్ష్మీ కాపు వీధికి చెందిన శివ(38)తో అక్రమ సంబంధం పెట్టుకొంది. శుక్రవారం బయటకు వెళ్లి తిరిగి వచ్చిన హరికి భార్య పడకగదిలో కనిపించడంతో ఇంట్లోని కత్తితీసి లక్ష్మీ తలపై నరికాడు. శివను మెడపై పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ లక్ష్మీని పుత్తూరులో ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి రుయాకు తరలించారు. శివ పుత్తూరు ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. హరిని అదుపులోకి తీసుకొన్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చంద్రగిరి: తిరుపతి-పీలేరు రహదారి విద్యానికేతన్ విశ్వవిద్యాలయం సమీపంలో కారు ఢీకొనగా చంద్రగిరి కి చెందిన చంద్రగిరి ఆర్ఎఫ్ రోడ్ బిజిఆర్ కాంప్లెక్స్‌లో నివాసముందు సురేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్ బి.జి.ఆర్ కాంప్లెక్స్ లో నివాసముండు సురేష్ తన సొంత పనులు ముగించుకుని చంద్రగిరికి వెళ్లడానికి విద్యానికేతన్ పాఠశాల ఎన్‌బిడి లేడీస్ హాస్టల్ సమీపంలో గురువారం రాత్రి సుమారు 11.00 గం.ల సమయంలో రోడ్డుపై ఉండగా భాకరాపేట వైపు నుండి తిరుపతి వైపు వెళుతున్న టయోటా ఇతియోస్ కారును దాని డ్రైవర్ అతివేగంగా అజాగ్రతగా నడిపి సురేష్ ను బలంగా ఢీ కొనగా సురేష్ కుమార్ రక్త గాయాలై అక్కడిక్కడే చనిపోయి నాడు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం తిరుపతి ఎస్వీ వైద్య కళాశాలకు తరలించి సురేష్ తమ్ముడు అల్లం విష్ణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి.ఐ. సురేష్ కుమార్ ఆదేశాలతో ఎస్ఐ. ఆర్. మురలీమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంద రోజుల ప్రణాళిక మీ వందేళ్ల జీవితం

విశాలాంధ్ర-కార్వేటినగరం: పది పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ మీ వందేళ్ల జీవితం అని మండల పరిషత్ అధికారి టి. చంద్రమౌళి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ పేర్కొన్నారు. శుక్రవారం హెచ్.ఎం నాదముని రెడ్డి అధ్యక్షతన జరిగిన డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల మెగా పేరెంట్ టీచర్ సమావేశానికి వారు ముఖ్య అతిదులుగా హాజరై ప్రసంగించారు. ప్రతి విద్యార్థి కష్ట పడి చదివి పరీక్ష రాసేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. మొత్తం 110 తల్లిదండ్రులు, 25 మంది గ్రామ పెద్దలు కో ఆప్టెడ్ మెంబెర్స్, పాఠశాల కమిటి చైర్మన్ త్యాగరాజు, వైస్ చైర్మన్ సంధ్య చంద్రశేఖర్ విద్యార్థులను తల్లిదండ్రులను ప్రోత్సహించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థి విజయ్ కుమార్ శుభదిన్ భోజనం అందించారు. ఉపాధ్యాయులు సరస్వతి, రవి, బొజ్జా రాము, కిషోర్ కుమార్, సుమతి, మాలతి, కలై వాణి, రంజిత్ కుమార్, రాములు, గ్రామస్థులు కోఆప్టెడ్ మెంబర్ సుధాకర్ ఎలుమలై పాల్గొన్నారు.

జీఎస్టీ సర్టిఫికెట్ కోర్స్ విజయవంతం



విశాలాంధ్ర-పుత్తూరు: వస్తు మరియు సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థ వల్ల దేశమంతా ఒకే పన్ను వ్యవస్థ అమలులోకి వచ్చిందని డాక్టర్ చంద్రమౌళి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో కామర్స్ అధ్యాపకులు డాక్టర్ జి. తిరుమలయ్య ఆధ్వర్యంలో 50 రోజుల సర్టిఫికెట్ కోర్సు ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ విధానం వల్ల పన్ను ల వ్యవస్థలో అవినీతి తగ్గుతుందని తెలిపారు. కోర్స్‌ను పూర్తి చేసిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కోటేశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జి. తిరుమలయ్య, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ వి. వాసవి, శ్రీనివాసులు,లక్ష్మీ, జ్యోతి, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

శేఖర్ నాయుడుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య

విశాలాంధ్ర-దక్కిలి: మండలం చెన్న సముద్రం కు చెందిన దళిత మహిళ వరలక్ష్మి పై దుర్మార్గంగా దాడి చేసి హత్య చేయాలని చూసిన శేఖర్ నాయుడు ను తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం దక్కిలి పోలీసు స్టేషన్ ఎదుట బాధిత కుటుంబ సభ్యులతో కలిసి శేఖర్ నాయుడిని అరెస్టు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ దక్కిలి మండలం తురకపల్లి చెన్న సముద్రం గ్రామానికి చెందిన దక్కిలి తిరుపాలుకు చెందిన భూమిని అదే ప్రాంతంలో ఉన్న మిట్ట పాలెం కు చెందిన శేఖర్ నాయుడు అనే వ్యక్తి దౌర్జన్యంగా గత రెండు సంవత్సరాలుగా దున్ని సాగు చేసుకుంటున్నాడు. దళిత కుటుంబాన్ని ఆ భూములోకి రానివ్వకుండా దౌర్జన్యంగా అధికార మదముతో వారిని అనేకమార్లు ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ విషయంపై అనేకమార్లు రెవెన్యూ అధికారులు పోలీసులు సక్రమమైన పద్ధతులు సమస్యను పరిష్కరించక పోవడంతో డిసెంబర్ ఒకటో తారీఖున దళితులకు చెందిన భూమి దగ్గరకు వెళ్లినందుకు గాను శేఖర్ నాయుడు మరియు వారి బంధు వర్గం వ్యవసాయ భూమి వద్దకు వచ్చి భార్యాభర్తలు ఇద్దరినీ దారుణంగా బురద కయ్యలో వేసి తొక్కి కొట్టి కోడి కత్తులతో చంపాలని ప్రయత్నించారన్నారు. వారు గట్టిగా కేకలు వేయడంతో వారు వదిలిపెట్టి వెళ్లారు. ఇంత దారుణానికి వడి గట్టిన శేఖర్ నాయుడు ను పోలీసులు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ చట్టం కింద మరియు హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు అలా చేయని పక్షంలో దళితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. దళితులు గత 60 70 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమి వివరాలను ప్రభుత్వం సమగ్రంగా గుర్తించి దళితులకు చెందిన అసైన్డ్ భూమిని తిరుపాలు కుటుంబం సాగు చేసుకొనుటకు రెవిన్యూ వారు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. వెంకటగిరి నియోజకవర్గ కార్యదర్శి పల్లెపాటి బాలకృష్ణయ్య మాట్లాడుతూ వరలక్ష్మి అనే మహిళను అతి దారుణంగా కొట్టడం భూమిలోకి వస్తె చంపేస్తానని భయబ్రాంతులకు గురి చేయడం శేఖర్ నాయుడుకు తగదని శేఖర్ నాయుడు తక్షణమే దళితుల భూమిని దళితులకు అప్పగించకపోతే సిపిఐ నాయకత్వంలో ఎర్రజెండాలు నాటి దళితుల భూమిని దళితులకు అప్పగించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ వెంకటగిరి మండల కార్యదర్శి నర్సింలు హ్యూమన్ రైట్స్ నాయకులు సాల్మన్, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజా వీధి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో పేరెంట్ టీచర్ మీటింగ్

విశాలాంధ్ర-బంగారుపాలెం: బంగారుపాలెం మండలంలోని రాజా వీధిలో ఉన్న మోడల్ ప్రైమరీ స్కూల్ నందు శుక్రవారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం (మెగా పేరెంట్ టీచర్ మీటింగ్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణ్ అభయ ట్రస్ట్ అధినేత కళ్యాణ్ మరియు మాధవ నాయుడు ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంపొందించడం, విద్యార్థుల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం. ఈ సందరరేగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలు, అతిథులను పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం. వై.కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎస్.రామకృష్ణ బి.వనజ కుమారి, ఎ.సి.శేఖర్‌తో పాటు ఎస్.ఎం.సి. (స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఉప సర్పంచ్

విశాలాంధ్ర-పూతలపట్టు: ఐరాల మండలం పొలక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశానికి హాజరై ఉపాధ్యాయులతో కలసి పేరెంట్స్‌ను ఉపసర్పంచ్ బత్తల సురేంద్ర నాయుడు ఆహ్వానించారు. అనంతరం పేరెంట్స్ మీటింగ్ ప్రాముఖ్యత గురించి ప్రసంగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హెడ్మాస్టర్ లత, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మెన్ సుజాత.వైస్ చైర్మన్ భాస్కర్ ఉపాధ్యాయులు వేణు, రామకృష్ణ భాను, ఇతర ఉపాధ్యాయులు పేరెంట్స్ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా పేరెంట్స్‌కు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.

హంద్రీనీవా పై బ్రిడ్జి నిర్మించాలి

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని దేవలంపేట పాలెం పంచాయతీలలోని తుడుము వారి పల్లి గ్రామస్తులు రైతులు తమ ఊరికి వెనుక ఉన్న హంద్రీనీవా పై ట్రాక్టర్ వెళ్లేంత వెడల్పు బ్రిడ్జి నిర్మించాలని కోరారు. హంద్రీనీవా అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న గత ప్రభుత్వాలలో ఫలితం శూన్యమని ఇప్పుడున్న ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి రైతులకు గ్రామస్తులకు న్యాయం చేయాలని తెలిపారు. గ్రామంలోని రైతులకు సుమారు 100 ఎకరాలు హంద్రీనీవా పరమటి వైపునే ఉన్నదని పొలాలకు వెళ్లే మార్గం చాలా దూరమని కావున పల్లె వెనక వైపు హంద్రీనీవా పై బ్రిడ్జి నిర్మిస్తే రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఉన్నత అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి సహకరిస్తారని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నాం

విశాలాంధ్ర-కుప్పం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం కుప్పం మున్సిపాలిటీ 8 వార్డులోని కెజిబివి పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, తెదేపా పట్టణ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, స్థానిక కౌన్సిలర్ గణపతి, కౌన్సిలర్ ఎంఆర్ సురేష్, నాయకులు మురుగేష్ ప్రతాప్ సింహ, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరలాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యం లో ఎన్నో మార్పులని తీసుకొస్తున్నారన్నారు. అలాంటి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.

పాఠశాలల్లో పండగ వాతావరణం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం కోటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బళ్ళాపురం మురళి ప్రసంగిస్తూ పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం ఈ నాలుగు కలిస్తేనే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధించగలడని విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తే ఆ గ్రామం మండలం జిల్లా రాష్ట్రము దేశము అభివృద్ధి పదములోకి వెళుతుందని తెలియజేశారు. గ్రామ పెద్ద చంద్రమౌళి ప్రసంగిస్తూ ప్రభుత్వము విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ ముబీన్ తాజ్ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి శివకుమార్ షాహీన్ బాబు రమేష్ వెంకటరమణ ఉషారాణి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆయిల్ ప్యాకెట్లు తీళ్లెళ్లే లారీ బోల్తా

- ప్రమాదాన్ని చూసేందుకు వెళ్లిన వారిపై దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

- ప్రమాదంలో ఒకరు మృతి. ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఆయిల్ ప్యాకెట్లు తీసుకెళ్లుతున్న లారీ బోల్తాపడిన సంఘటన మండల పరిధిలోని ఆర్కేవీబీపేట రోడ్డు సమీపంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.... చెన్నై నుంచు ఆయి ప్యాకెట్లతో చిత్తూరు వైపు వెళుతున్న లారీ ఆర్కేవీబీపేట సమీపానికి చేరుకునేలోపు డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో అకస్మాత్తుగా రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని బోల్తాపడింది. దీంతో సమీపంలోని ఇందిరా కాలనీకి చెందిన రామలింగం (65). గిరిబాబులు ప్రమాద చోటు చేసుకున్న స్థలానికి చేరుకు చూస్తున్న సమయంలో తిరుపతి నుంచి ఆర్టీసీ బస్సు అతి వేగంగా దూసుకొచ్చి లారీ వద్ద నిల్చున్న వ్యక్తులపై దూసుకు వెళ్లడంతో రామలింగం. గిరిబాబుకు తీవ్రగాయాలు అయింది. ఈ క్రమంలో ఇందిరా కాలనీ వాసులు అక్కడికి చేరుకుని క్షతగాత్రులను 108 వాహనం ద్వారా మండల కేంద్రంలోని సీహెచ్సీకి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ రామలింగం మృతి చెందాడు. తీవ్రగాయాలైన గిరిబాబును మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రామలింగం. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

నేడు జడ్పీ సమావేశం

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నారు. జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానున్నది. ఈ సమావేశంలో పలు అంశాలపై సుదీరంగా చర్చ జరిగే అవకాశం ఉంది.ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జడ్పీటీసీలు ఎంపీపీలు తోపాటు ఎంపీలు ఎమ్మెల్యేలు వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు.

ఎల్లమ్మ గుడిలో అభిషేకాలు

విశాలాంధ్ర-కల్లూరు: మండలంలోని పులిచెర్ల, కల్లూరు మార్గమధ్యల వెలసిన ఎల్లమ్మ ఆలయంలో ఉదయం రాహుకాలంలో అమ్మవారికి అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈపూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోటూరి మురళీమోహన్ రెడ్డి, వైసిపి నాయకులు రాయల్ మోహన్, రమణ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన స్థలం ఆక్రమణ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని దుర్గ సముద్రం పంచాయతీ డి రాజులూరు 25 కుటుంబాలు ఉన్నాయి కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ఎవరు మరణించిన సర్వేనెంబర్ 544 నందు 50 సెంట్లు భూమిని ప్రభుత్వం వారు ఎస్టి కులాలకు స్మశాన వాటిక స్థలం కేటాయించారు. దాదేపల్లి గ్రామంలోని ముస్లిం సోదరులు స్మశాన స్థలాన్ని ఆక్రమించి పశువుల గడ్డి నాటారు గ్రామస్తులు ఆక్రమణకారులను విచారించగా మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ దౌర్జన్యం చేశారు దారి కూడా మూసేశారు గ్రామస్తులు చౌడేపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ పార్వతి కి వినతి పత్రం అందజేశారు వెంటనే వీఆర్వో నాగేశ్వర్ రెడ్డి తగు చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

చిన్నారుల దాతృత్వం

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెం మండల ప్రజా పరిషత్ మోడల్ స్కూల్ మెయిన్ లో మెగా పేరెంట్, టీచర్స్ డే సందర్భంగా ప్రవాస భారతీయులు జాంబియా దేశానికి చెందిన చిన్నారులు దీవి దేవికా సిరి, అర్జున్లు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న మెగా పేరెంట్,టీచర్స్ డే సంబరాలను గమనించి వారు దాచుకున్న సొమ్ముతో 50 మంది విద్యార్థులకు విద్యా పరికరాలు, మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మ చిన్నారుల దాతృత్వపు ఆలోచనకు అభినందించారు. కార్యక్రమంలో ప్రవాస భారతీయులు, నేత్ర వైద్య నిపుణులు దీవి అశోక్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వి.రమణయ్య,ఎం మాధవి విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

గిరిజన కుటుంబాలకు అండగా రాజనేని

విశాలాంధ్ర-గూడూరు: తుపాను ప్రభావంతో గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామంలోని గిరిజన కాలనీ ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వారు జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. దీనితో స్థానిక అంగన్వాడీ కార్యకర్త బండి కోటేశ్వరి ద్వారా రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాజ నేని శ్రీనివాసులు నాయుడుకు తెలియ చేయడంతో 30 మంది గిరిజన కుటుంబాలకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనులు రాజనేనికి ధన్యవాదాలు తెలిపారు.

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంటర్ చర్చ్ సర్వీస్ అసోసియేషన్, సి.ఎం.ఎస్.ఐ ఏపీ కోఆర్డినేటర్ విజయ కుమారి పేర్కొన్నారు. మండలంలోని అరిగిల కండ్రిగ గ్రామంలో శుక్రవారం అరుంధతివాడ, ఎరుకల కాలనీలలో ఎంటర్ చర్చ్ సర్వీస్ అసోసియేషన్, సి.ఎం.ఎస్.ఐ వారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెవ.డాక్టర్ మోజస్ మనోహర్ వారి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులపై అవగాహన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటేశులు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు సోకే అవ కాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు వాతావరణం మార్పుల వల్ల వచ్చే జలుబు, ఫ్లూ, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, శ్వాసకోశ సమస్యలు, కడుపునొప్పి వాంతులు, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, తలనొప్పి,ఒళ్ళు నొప్పులు, వికారం వాంతులు లాంటివి వస్తే సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్యులను కలవాలన్నారు. వచ్చిన వారికి మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వేలూరు గోవింద స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ముందుగా కళాశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, దాత దశరద రెడ్డి, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూతన తరగతి గదులను ప్రిన్సిపాల్ రాజశేఖర్, దాత దశరథ రెడ్డి, కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. దాతల సాయంతో సుమారు 14 లక్షల 75 వేల రూపాయలతో ఈ నూతన తరగతి గదులను నిర్మించడం చాలా శుభపరిణామని నాని తెలిపారు. కళాశాలల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలకు ఎమ్మెలే సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల స్థాయి అధికారులు, కళాశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ సంస్కరణలే మార్పునకు నాంది

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు అవుతున్న విద్యా కార్యక్రమాలు, నూతన సంస్కరణలను ఆయన సమీక్షించారు. ఎమ్మెల్యే పాఠశాల తరగతి గదులు, ల్యాబ్లు, డిజిటల్ లెర్నింగ్ రూమ్లను పరిశీలిస్తూ విద్యార్థులతో స్నేహగా ముచ్చటించారు. నాణ్యతతో కూడిన విద్య అందేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, తల్లిదండ్రులతో మాట్లాడి వారి పిల్లల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న చర్యలను వివరించారు.

రికార్డులను పరిశీలించిన డిఎస్పి చెంచు బాబు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారి సత్రం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వివిధ రికార్డులను, కేసుల పురోగతిని క్షుణంగా పరిశీలించారు. అదేవిధంగా పోలీసులు ప్రజలతో ఉన్న తీరును ఆరా తీశారు. అనంతరం సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరావు, ఎస్సై అజయ్ కుమార్ ఉన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం 3.0 నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థి దశనుండే సమాజ సేవను అలవర్చుకో వాలన్నారు. అనంతరం తల్లిదండ్రులు, టీచర్స్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి డైరెక్టర్ మల్లి శ్యామల, కోలా ఉమ, పాఠశాల హెచ్ఎం మములా జాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి డక్కిలి మరియు బాలాయపల్లి మండలాలకు సంబంధించిన ప్రతి డీలరు తప్పకుండా తమ యొక్క ఎరువుల లైసెన్సు నందు ఫారం లను నమోదు పరచుకోవాలని, మరియు స్టాక్ రిజిస్టర్లు బిల్లు పుస్తకములు తప్పకుండా వారి యొక్క షాప్ నందు ఉంచాలని ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయించినట్లయితే లైసెన్సులు రద్దు చేయడం జరుగునని వ్యవసాయ శాఖ అధికారి అనసూయ డీలర్లను హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పీసుజాత పి.శిరీష టి.విజయలక్ష్మి మరియు డీలర్లు పాల్గొన్నారు.

వాహన రాకపోకలు పునరుద్ధరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలో నీ తిప్పవరప్పాడు చాప్ట పై దిత్వ తుపాను ప్రభావంతో భారీగా వరద నీరు చేరడంతో గత రెండు రోజులుగా గూడూరు, రాపూరు, పొదలకూరుకు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రి వర్షాలు తగ్గడంతో వరద నీరు తగ్గుముఖం పట్టడంతో గూడూరు తహసీల్దార్ ఆర్.వి. ప్రసాద్, రూరల్ ఎస్.ఐ. తిరుపతయ్య అగ్నిమాపక సిబ్బందితో కలిసి పరిశీలించి, వాహన రాక పోకలను పునరుద్ధరించారు.

రైతు సేవా కేంద్రంలో ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ ప్రాంతంలో గోపాలకృష్ణ పురం రైతు సేవ కేంద్రంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్. గంజి మాధవయ్య వారి ఆధ్వర్యంలో రైతులకు యూరియా ఎరువు పంపిణీ చేయబడినది. వారు మాట్లాడుతూ మండలంలో 72 టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్, మరియు టిడిపి నాయకులు హరి గోపాల్, ముని లక్ష్మమ్మ, జెసిపి చిన్న మునేంద్ర, అశోక్, గంగా కుమార్, సుబ్బు, గంగయ్య,మరియు పంచాయతీ సెక్రెటరీ రైతు సేవా కేంద్రం సిబ్బంది సాయి కృష్ణ విహెచ్ఏ, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరంగారి ధనంజయ రెడ్డి కర్మక్రియల్లో ఎమ్మెల్యే నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి పట్టణం రెడ్డి వీధికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి సోదరుడు వీరంగారి ధనంజయ రెడ్డి కర్మ క్రియలకు గురువారం హాజరై ధనంజయ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పులివర్తి నాని నివాళులర్పించారు. వీరంగారి ధనంజయ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దానిలో భాగంగా వీరంగారి ధనంజయ రెడ్డి కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని వీరంగారి ధనంజయ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు బాలకృష్ణమూర్తి, ఈశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, మండల కోశాధికారి హరి, ఎల్లయ్యరెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పది కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సీఐ జయచంద్ర మరియు సిబ్బంది కలిసి రేణిగుంట రైల్వే స్టేషన్ సమీపంలో గల కార్ పార్కింగ్ స్థలంలో దాడులు నిర్వహించగా ఇద్దరు అనుమానిత వ్యక్తుల వద్ద నుండి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు ఒడిస్సా రాష్ట్రంకు చెందిన కైలాష్ బారిక (29), బాబు గౌడ్ (24), అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయిని ఒడిస్సా నుండి తీసుకుని గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ ఏరియా లో ఉన్న చాహల్ అనే వ్యక్తికి అప్పగించాలని వెళ్తుండగా మార్గమధ్యంలోని రేణిగుంట వద్ద దిగగా పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి తిరుపతి కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపారు. పరారీ లో ఉన్న చాహల్ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేసామన్నారు. అడిషనల్ ఎస్పీ రవి మనోహారాచారి మాట్లాడుతూ ఈ గంజాయి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి తరలిస్తున్న వారిని పట్టుకున్న సీఐ జయచంద్ర వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు అభినందించారు.

లక్ష్మయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని పాంచాలి నగర్ వీధిలో నివాసముంటున్న వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ గౌరీ తండ్రి విశ్రాంతి ఉద్యోగి ఏఎస్ఐ లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, రేణిగుంట పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రభాకర్ పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

జాతీయ స్థాయి క్రీడలకు జెడ్పీహెచ్ఎస్ బత్తులవల్లం విద్యార్థులు

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యంరగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక ఎస్. గౌతమి తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులవల్లం విద్యార్థులు ఎస్. గౌతమి పొదలకూరులో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరి నందుఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరపున పాల్గొనడం జరుగుతుంది జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం కృష్ణాజిల్లా, గన్నవరం జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టుకు అండర్/ 14 కేటగిరి నందు ఎంపిక అవడం జరిగింది. వీరు ఒరిస్సా... భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జెట్ తరపున పాల్గొనడం జరుగుతుంది. ఈ మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులు. కుమార్ ను ప్రధాన ఉపాధ్యాయులు జయసుధ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యా కమిటీ చైర్మన్ శ్యాంబాబు గ్రామస్తులు అభినందించారు.

చదువులతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండలం లోని మాదనపల్లి పంచాయితీ చీమనపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 పంచాయితీ సర్పంచ్ నాగలక్ష్మి రమేష్ పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, సమాజం ఈ నాలుగు కలిస్తేనే విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి సాధించగలడని విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి సాధిస్తే ఆ గ్రామం మండలం జిల్లా రాష్ట్రము దేశము అభివృద్ధి పదములోకి వెళుతుందని తెలియజేశారు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చాలా సులభంగా ఆటల ద్వారా విద్యను నేర్చుకోవడానికి ప్రభుత్వం టర్ల ఎఫ్ ఎల్ ఎన్ జాతి పితార వంటి ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు చాలా సులభంగా పాఠాలు నేర్చుకోవడానికి ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గా రమాదేవి రత్నమ్మ సలీం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

విశాలాంధ-రేణిగుంట: రేణిగుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజా సమస్యలపై ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు.ముఖ్యంగా రేణిగుంటలో మూడు సమస్యలపైన అర్జీలు రావడం జరిగిందన్నారు. మొదటి సమస్యగా గత ప్రభుత్వంలో ఇంటిపట్టాలు ఏవైతే జగనన్న కాలనీ ఇచ్చారో స్థలాలు మాత్రం చూపించలేదని, ఒకే స్థలం పైన ఇద్దరు ముగ్గురికి ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి అర్హులైన వాళ్లందరికీ స్థలాలు మంజూరు చేస్తామన్నారు. దీనిపైన అసెంబ్లీలో కూడా చర్చిస్తామని తెలిపారు. దీనిపై తాసిల్దార్ పది రోజులలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు.తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ లను పూర్తిగా మరమత్తులు చేస్తామన్నారు.గురువారం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను కలిశానని ఆయన శ్రీకాళహస్తి నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరు చేశారన్నారు.ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను 15 రోజులలోపు ఆ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆహార పొట్లాలు పంపిణీ



విశాలాంధ్ర-కోట: దిత్వా తుఫాన్ కారణంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు జీవనోపాధి కోల్పోయిన పేదలకు ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ సహకారంతో గూడూరు శాసనసభ్యులు డాక్టర్. పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కేశవరం, గూడలి, చెందోడు, జరుగుమల్లి, నెల్లూరుపల్లి కొత్తపాలెం, శ్యామసుందర పురం, నార్త్ గిరిజన కాలనీ, కాలువ గట్టు గిరిజన కాలనీ, అరుంధతివాడ వెంకన్నపాలెం తదితర గ్రామాలలో ఆహార పొట్లాలు టీడీపీ నాయుకులు పంపిణీ చేశారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు, ఎంపీటీసీలు శంషుద్దీన్, నారాయణ, కోకర్ల నాగార్జున మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య: ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్స్ సమావేశాలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని 96 ప్రాథమిక, ప్రాథమికోన్నత తల్లిదండ్రుల తో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. తూగుండ్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో సామర్థ్యం కలిగిన ఉపాధ్యాయులతో బోధన జరుగుతుందని ప్రైవేటు బడులకన్నా ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా పిల్లలకు అన్ని సదుపాయాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకొని పిల్లలు అభివృద్ధి పథంలో నడవాలని, ఇంటిదగ్గర తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రోత్సహిస్తూ విద్యకు ప్రాధాన్యత నివ్వాలని, నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్య నుంచి డాక్టరేట్ పొందే వరకు చదివానని, అందరూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రనాయుడు సమావేశానికి హాజరైన తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ వారు పిల్లల యొక్క సామర్థ్యాలను వారికి వివరించారు. పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని విధాల పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. వీటితోపాటుగా పాఠశాల ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని మరియు పాఠశాలకు నూతనంగా వంటగదిని నిర్మించేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ వీటికి తగిన నిధులు మంజూరు చేసి త్వరలో పనులు పూర్తి చేసేందుకు సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి తరగతిలోనూ ఎంపిక చేసిన పిల్లలకు బహుమతులందచేశారు. పాల్గొన్నారు. అనంతరం తూగుండ్రం సచివాలయంలో ఏర్పాటు చేసిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల దగ్గర వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి మనోహర్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ నరేంద్ర, ఏవో లోకేష్, పెనుమూరు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కృష?మనాయుడు, మండల పిఏసిఎస్ అధ్యక్షులు మోహన్ నాయుడు, జిల్లా యాదవ సాధికారిక అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్, కార్యదర్శి కోదండ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యదర్శి శాంత్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షుల రెడ్డి, బూత్ కన్వీనర్లు నరసింహనాయుడు, శంకర్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర, దాసరపల్లి శంకర్, పిల్లల తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి విజయానికి కృషి చేయడానికే మెగా పీటీఎం 3.0

విశాలాంధ్ర-చిట్టమూరు: విద్యార్థుల విజయానికి కృషి చేయడానికి ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులతో తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆరూరు పెద్ద దళితవాడ ప్రైమరీ పాఠశాల చైర్మన్ బల్లి ఉదయ్ గుర్తు చేశారు.శుక్రవారం మండల పరిధిలోని ఆరూరు పెద్ద దళితవాడ ప్రైమరీ పాఠశాలలో హెచ్ఎం వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల చైర్మన్ బల్లి ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థి సామాజిక, మానసిక పురోగతిని చర్చించాలన్న ఉద్దేశంతోనే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం అన్నారు. దీనివల్ల విద్యార్థి బలాలు,బలహీనతలు,ఇంటి వద్ద నేర్చుకోవడానికి మద్దతు,ఉమ్మడి లక్ష్యాలను నిర్దేశించుకోవడంపై దృష్టి పెడతారన్నారు. ముఖ్యంగా ఈ సమావేశాల్లో ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కలిసి విద్యార్థి విజయానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దీంతోపాటు పిల్లల పనితీరు,ప్రవర్తన,అభ్యాస శైలి గురించి లోతుగా అర్థం చేసుకోవడానికి వీలు పడుతుందన్నారు.ఇదేగాక ఎదురయ్యే విద్యాపరమైన ప్రవర్తనా సమస్యలను గుర్తించి అందుకు తగ్గ పరిష్కారాలను కనుగొనడం జరుగుతుందన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా,విద్యార్థి మొత్తం శ్రేయస్సుపై చర్చించే ఒక అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరూ రు సర్పంచ్ కాకి చెంగమ్మ,పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశపరచడం జరిగినది. వారిని ఉద్దేశించి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయ్ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని,మంత్రి నారా లోకేష్ ఈ విషయంలో ఎక్కువ చొరవ చూపి మార్పులు రావడానికి దోహదపడ్డారని,ఈ విషయాలను విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులకు సహకరించి, వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి వారిని సమాజంలో మంచి పౌరులుగా జీవించేందుకు చర్యలు తీసుకోవడంలో ప్రధాన పాత్ర తల్లితండ్రులదేనని,ఆ తర్వాతనే ఉత్పాధ్యాయులదని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులతో బాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విజన్ (కళ) మాడ్యూల్ శిక్షణ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల మహిళా సమైక్య కార్యాలయంలో వెలుగు ప్రాజెక్ట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న విజన్ (కళ) మాడ్యూల్ శిక్షణ కార్యక్రమం మూడో రోజు శుక్రవారం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీదేవి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి మహిళా సంఘంలో సభ్యులకు స్పష్టమైన విజన్ (కళ) ఉండటం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆ విజన్ను కార్యరూపంలోకి తీసుకువచ్చే దిశగా ప్రణాళిక, క్రమబద్ధమైన శిక్షణ, సమష్టి కృషి అవసరమని చెప్పారు. గ్రామ సంఘాలు, మండల సమైక్యలు తమ విజన్ను సమర్థవంతంగా అమలు చేసినప్పుడే మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎదగడం సాధ్యమవుతుందని పీడీ శ్రీదేవి స్పష్టం చేశారు. కార్యక్రమంలో 8 మండలాలకు చెందిన ఏపీఎంలు, సీసీలు, డిఎంజిలు, ఎంఎస్ఏలు, గుడిపాల మండల వెలుగు సిబ్బంది, ఎంఎస్ ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పిటీఎం సమావేశం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల పాఠశాలల యందు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయుల ఆహ్వానం మేరకు విద్యార్థుల తల్లిదండ్రులు విచ్చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పర్చిన సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశపడుతున్న పథకాలను, లాభాలను గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యం, తీర్థం ప్రధానోపాధ్యాయులు లక్ష్మీపతి, బైరెడ్డిపల్లి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంచాల, బాలుర విభాగం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోరంజని, కమ్మనపల్లి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అనిత, కేజీబీవీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, ఏ పీ ఆర్ ఎస్ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సత్య సుప్రజ, ఎమ్మార్పీలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పిల్లల తల్లిదండ్రులకు పాద సేవ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని చారాల ఎంపీపీ స్కూల్ నందు అత్యంత వైభవంగా పిల్లల తల్లిదండ్రులకు తమ పిల్లలతోనే తల్లిదండ్రులకు పాద సేవ నిర్వహించారు గ్రామంలో అత్యంత వైభవంగా పండుగ వాతావరణం లో మొట్టమొదటిసారిగా స్కూల్ నందు గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పిల్లలను క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. హెచ్ఎం లక్ష్మీనారాయణ ప్రసాద్, గణేష్, వసంత స్రవంతి సుబ్రహ్మణ్యం చైర్మన్ శ్రీనివాసులు పిల్లలు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో లోని స్థానిక భవిత కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి మండల విద్యాశాఖధికారి కే రవీంద్రనాథ్, రెండోవ మండల విద్యాశాఖధికారి, ఆవల ముని సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవయవలోపాన్ని మరచి, స్వశక్తితో గర్వంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. దివ్యాంగులు తమ వైకల్యాన్ని ఓడించి జీవితంలో సాధిస్తున్న విజయాలను మిగతావారు స్ఫూర్తిగా తీసుకోనే రోజులు వచ్చాయన్నారు. ఇటీవల శ్రీకాళహస్తి నందు జరిగిన జిల్లా స్థాయి వికలాంగుల స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని మొదటి స్థానం బహుమతి పొందిన దివ్యాంగుల పిల్లలకు మండల విద్యాశాఖధికారుల చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య, భవిత పాఠశాల ఉపాధ్యాయులు అయ్యప్ప రెడ్డి, పిజి నయోమి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండలంలోని పెద్ద కన్నలి ఎస్టీ కాలనీకి చెందిన వరద బాధితులకు శుక్రవారం వైస్ ఎంపీపీ మల్లికమ్మ ఆధ్వర్యంలో చీరలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. దిత్వా తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఎస్టీ కాలనీలోని కొన్ని ఇళ్లు నీట మునిగాయి. బాధిత కుటుంబాలకు అధికారులు కొత్త కన్నలి అంగన్వాడీ కేంద్రంలో వసతి కల్పించారు.

చంద్రన్న పాలనలో విద్యకు ప్రాధాన్యం

- మెగా డీఎస్సీతో ఉపాధ్యాయుల భర్తీ..
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించ డంతో పాటు డ్రగ్స్ నిర్మూలనపై కఠినంగా వ్యవహరిస్తోందని పలమనేరు శాసనస భ్యులు అమర్నాథ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల బలోపేతానికి పటిష్టమైన విద్యావ్యవస్త కు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం క్రింద విద్యార్థుల తల్లుల వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో నిరుద్యోగ నిర్మూలల్లో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను పెద్ద ఎత్తున నియమించి పాఠశాలలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలు కళాశాలలకు పంపిన తర్వాత వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. విద్యార్థులు శారీరక, మానసిక ఉల్లాసానికి చదువులతోపాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వీకోటకు రూసా నిధులతో మంజూరైన డిగ్రీ కళాశాల భావన నిర్మాణాలను ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే బాలికలు బస్సు సౌకర్యాలను వినియోగించుకొని హాజరు శాతాన్ని పెంచుకోవాలన్నారు. సమావేశ అనంతరం వీకోట మండ లానికి చెందిన షికారిలు తమకు శాశ్విత నివాస గ ృహాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలక ృషా?రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాంబాబు నాయుడు, తహసిల్దార్ ఉదయ్ సంతోష్, ఎంపీడీవో వెంకటేశ్వర్రావు తోపాటు పెద్ద ఎత్తున స్థానిక నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.41కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,41,30,077లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలలో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 34.2గ్రాముల బంగారు, 375.8కిలోల వెండి, 108 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయి. ఈ ఆదాయం గత నెల 12నుంచి 23రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

రాష్ట్ర కబడ్డీ జట్టుకు కల్లూరు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - కల్లూరు: రాష్ట్ర కబడ్డీ జుట్టుకు కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మహేష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. బుధవారం బియన్ కండ్రిగలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ద్వారా రాష్ట్ర స్థాయి అండర్ 14 జట్టుకు విద్యార్థి మహేష్ ఎంపికయ్యారని విద్యార్థి మహేష్ ను ప్రధానోపాధ్యాయురాలు మరియు వ్యాయామఉపాధ్యాయులురాజశేఖర్,రెడ్డి ప్రవీణలు అభినందించారు.

వరసిద్ధి వినాయక స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర -పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గ ఐరావలం మండలం,శ్రీ స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా 21 రోజులకు రాబడిన ఆదాయం - 1,72,10,021/- రూపాయలు,బంగారం 39.గ్రాములు,వెండి :890. గ్రాములు, గో సంరక్షణ హుండీ ద్వారా - 16,514/- రూపాయలు.నిత్య అన్నదానం హుండీ ద్వారా - 22,067/- రూపాయలు.ఫారిన్ కరెన్సీ-యు.ఎస్.ఎ 932 డాలర్స్ ,యూఎస్ఈ 520 ధరమ్స్ ,ఆస్ట్రేలియా 10 డాలర్స్ ,ఇంగ్లాండ్ 10 పౌండ్స్ ,మలేసియా 50 రింగ్ స్ట్ ,సింగపూర్ 02డాలర్స్ ,సౌదీ 10 రియాల్స్ ,ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ , తెలిపారు, ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, డి.ఈ.ఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు - రవీంద్రబాబు, ప్రసాద్, హరి మాధవరెడ్డి, ధన పాల్, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, తదితరులు పాల్గొన్నారు.

బయో గ్యాస్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

- తిరుమలలో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులు,ఘన వ్యర్థాల నిర్వహణపై అదనపు ఈవో సమీక్ష

విశాలాంధ్ర-తిరుమలకల్చరల్: తిరుమలలోని డంపింగ్ యార్డు వద్ద ఐఓసీఎల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘన వ్యర్థాల నిర్వహణపై పద్మావతి అతిథి గృహంలోని సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి టీటీడీ అధికారులు, ఐఓసీఎల్ ప్రతినిధులతో శుక్రవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బయో గ్యాస్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి 2026 జనవరి నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఐఓసీఎల్ ప్రతినిధులకు అవసరమైన సహకారం అందించాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఘన వ్యర్థాలను తొలగించడం పై కూడా సంబంధిత అధికారులతో చర్చించారు.పైప్ లైన్ పనులను పూర్తి చేసి గ్యాస్ ప్లాంట్ అవస రాల మేరకు విద్యుత్ కనెక్షన్ అందించేం దుకు తక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. గ్యాస్ ప్లాంట్ ప్రాంగణంలో కాలుష్య ద్రవాల నివారణకు అదనపు గల్పర్ మెషిన్లను ఏర్పాటు చేయాలన్నారు.టీటీడీ రవాణా విభా గం సమన్వయంతో ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న ప్రసాద కేంద్రంలోని కిచెన్ కు బయో గ్యాస్ సరఫరా చేసేందుకు ఐఓసీఎల్ చేపట్టే బర్నర్ మాడిఫికేషన్ పనులకు అయ్యే ఖర్చును టీటీడీ భరించేందుకు అదనపు ఈవో అంగీకారం తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ తరఫున సిఈ సత్యనారాయణ, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్, హెల్త్ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఐఓసీఎల్ ఈడీ పియూష్ మిట్టల్ (వర్చువల్), ఇంజినీరింగ్ సీజీఎం ఎలమరన్, సీఎస్ఆర్ డీజీఎం కైలాష్ కాంత్(వర్చువల్), డివిజనల్ హెడ్ జయంత్ కుమార్, ఇంజినీరింగ్ ఇన్ ఛార్జ్ స్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి ఎన్జీరంగా వర్శిటీలో..

ఘనంగా ప్రారంభమైన క్రీడా,సాంస్కృతిక పోటీలు

- ముఖ్య అతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో క్రీడా, సాంస్కృతిక పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్సిటీలో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకు డీన్ చెరుకూరి శ్రీనివాస్‌రావు, బోధకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 19 అగ్రికల్చర్ కళాశాలల 642 మంది క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు దూరదృష్టి తోనే ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటయ్యిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, ప్రతి ఏడాది పోటీలు నిర్వహించడం శ్లాఘనీయమని అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి క్రీడాకోటాలో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ప్రపంచవ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ రంగం ఎంత ప్రధానమో, ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యవసాయం కూడా అంతే ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ విశ్వ విద్యాలయం నుంచి చదువుకుని ప్రపంచం లోని 230 దేశాలలో విద్యార్థులు స్థిరపడ టం గర్వకారణమని అన్నారు. వర్సిటీ అభివృద్ధి చేసిన ధాన్య రకాలను 90 శాతం రైతులు వినియోగిస్తున్నారని వివరిం చారు.గత ప్రభుత్వం వ్యవసాయ కళాశాల లను నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ అన్ని రంగాలు అభివృద్ధి దిశగా సాగుతున్నాయని ఎమ్మెల్యే నాని అన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విద్యార్థుల్లో పట్టుదల ఉండాలి

- ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరిగేలా విద్యా బోధన సాగాలి

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగేలా విద్యాబోధన చేయాలని, ఇందుకోసం ఉపాధ్యాయులు క ృషి చేయాలని, విద్యార్థులు తమ లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలిసి చిత్తూరు రూరల్ మండలం తుమ్మింద పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0లో పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. మీ ఆశయం ఏంటి? ఆశయం సాధించడానికి ఏం చేస్తున్నావు? అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపైన నెలకు రూ.5వేల నుంచి 7,500 ఖర్చు చేస్తుందని, ఉపాధ్యాయులు దీన్ని ద ృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం మరింత పెంచాలన్నారు. అందుకోసమే ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలతో పాటు, పర్యవేక్షణ, పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించాలని ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి పాఠశాల తర్వాత ఏం చేస్తున్నారు స్నేహితులెవరు? ఏం చదువుతున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు కొంత సమయం వెచ్చించి తెలుసుకోవాలని, ప్రతి రోజు వారితో కొంత సమయం కేటాయించాలని తెలిపారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క ృషి చేస్తున్నారని, నేటితరం విద్యా అవసరాలకు అనుగుణంగా సరికొత్త సిలబస్ ను రూపొందించే పనిలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులతో మాక్ అసెంబ్లీని విజయవంతంగా నిర్వహించారన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బెరుకు వదిలి ధైర్యంగా మాట్లడేందుకు వీలు కలుగుతుందన్నారు. విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఇందుకోసం విద్యార్థులు సూార్తీవంతమైన వ్యక్తుల కథలను చదవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి పాలనా వ్యవహారాలపై అవగాహన పెంచుకొని ఆ దిశగా భవిష్యత్తు వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ అధ్యక్షుడు సీఆర్ రాజన్, టౌన్ బ్యాంక్ చైర్మన్ కే రమేష్, ఎంఈవోలు సెల్వరాజ్, మోహన్, పాఠశాల కమిటీ చైర్మన్ క ృష?మూర్తి, సర్పంచ్ సురేష్, హెచ్ఎం సుజాత, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.